## 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా




RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శనివారం | 09 -03 - 2024

సంపుటి: 1 | సంచిక : 290 | పేజీలు : 4 | వెల : 5/-




## శివోహం.. శివోహం

### తెలుగు రాష్ట్రాల్లో పోటెత్తిన భక్తులు


హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం

మిగతా 2వ పేజీలో...



**శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.**

## గులాబీ గుంపులో గుబులు



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణలో రాజకీయా పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. తమకు తిరుగులేదని భావించిన గులాబీ నేతలకు షాక్ ఇచ్చారు. దీంతో ఆ పార్టీ నేతలు పూర్తిగా డీలా పడ్డారు. అయితే ఓటమిని సమీక్షించుకోకుండా.. అధికార కాంగ్రెస్ తప్పుడు హామీలే తమ ఓటమికి కారణమని కాంగ్రెస్‌నే బీఆర్ఎస్ బాధ్యుల్ని చేస్తోంది. అదే పార్టీ శ్రేణులకు రుచించడం లేదు.ఎన్నికల్లో ఓడిపోయిన వారం పది రోజుల్లోనే కేసీఆర్ తన ఫాం హౌస్‌లో జారిపడ్డాడు. తుంటి ఎముక విరిగింది. దీంతో మూడు నెలలు బయటకు రాలేదు. దీంతో క్యాడర్‌లో మరింత నిరుత్సాహం నెలకొంది. ఇప్పుడిప్పుడే కేసీఆర్ బయటకు వస్తు న్నారు. కానీ ఆయన కారును పార్లమెంటు ఎన్నికల రేసులో నిలిపే అవకాశం కనిపించడం లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పుంజుకునే పరిస్థితి బీఆర్ఎస్‌లో కనిపించడం లేదు. దీంతో కీలక నేతలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు సిట్టింగ్ ఎంపీలు ఇప్పటికే చాలా మంది పార్టీ మారారు. ఎమ్మెల్యేలు పార్లమెంట్ ఎన్నికల తర్వాత జంప్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే వారిని ఆపే ప్రయత్నం గులాబీ నేతలు కనీసం చేయడం లేదు. ఇది కూడా క్యాడర్‌లో నిరుత్సాహానికి కారణవ-ఎవుతోంది.ఇక ఇటీవల కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. నలుగురు ఎంపీ అభ్యర్థులను కూడా ప్రకటించారు. అయితే ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో...

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పుంజుకునే పరిస్థితి బీఆర్ఎస్‌లో కనిపించడం లేదు. దీంతో కీలక నేతలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు సిట్టింగ్ ఎంపీలు ఇప్పటికే చాలా మంది పార్టీ మారారు. ఎమ్మెల్యేలు పార్లమెంట్ ఎన్నికల తర్వాత జంప్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే వారిని ఆపే ప్రయత్నం గులాబీ నేతలు కనీసం చేయడం లేదు.**

## టెన్త్ హాల్ టిక్కెట్లు విడుదల

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లు విడుదలయ్యాయి. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. పదోతరగతి రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, ఒకేషనల్ విద్యార్థుల హాల్‌టికెట్లను కూడా విడుదల చేశారు. తమతమ పాఠశాలల లాగిన్ వివరాలతోపాటు.. తమ పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం షెడ్యూలు ప్రకారం.. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు

మిగతా 2వ పేజీలో...





## టిక్కెట్ ఇవ్వకపోతే వెళ్లిపోతా

వరంగల్, ప్రభాతసూర్యుడు : తెలంగాణలో పలు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది బీజేపీ. అయితే కీలకమైన వరంగల్ స్థానాన్ని ఎందుకు పెండింగ్‌లో పెట్టింది. దీంతో టికెట్ ఆశిస్తున్న పలువురు నేతల్లో టెన్షన్ మొదలైంది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. బీజేపీలో చేరి...ఆ పార్టీ తరపున బరిలోకి దిగాలని లెక్కలు వేసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేటలో ఓడిపోయిన ఆయన...ఎలాగైన పవర్‌లో ఉండాలనే లక్ష్యంతో ఉన్నారు. బీఆర్ఎస్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ అగ్ర నేతలను ప్రసన్నం చేసుకునేలా పనిలో నిమగ్నం అయినట్లు తెలుస్తోంది. వరంగల్ ఎంపీ టికెట్ తనకేనని...అనుచరులకు చెబుతూనే పోటీకి సిద్ధమవుతున్నారు. తరచూ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడమే కాకుండా నిత్యం పార్టీ

మిగతా 3వ పేజీలో...

## ఎన్డీయేకి పూర్వ వైభవం

న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అభ్యర్థులను ప్రకటించడంతో పాటు ఆగ్రహించిన నేతలను బుజ్జగించి, పొత్తులు సెట్ చేసి మళ్లీ పాత మిత్రులను ఏకతాటిపైకి తెచ్చి బలాన్ని పెంచుకునేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ కి నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 'అబ్కీ పార్, 400 పార్' నినాదాన్ని ఇచ్చింది. ఇప్పుడు ఈ నినాదాన్ని ఎన్నికల ఫలితాల్లోకి అనువదించడానికి తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం వరకు సమీకరణాలను సెట్ చేయడంలో పార్టీ బిజీగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ , ఉత్తరప్రదేశ్‌లో జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ , హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని కర్ణాటకలో జనతాదళ్



సెక్యులర్ ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన తర్వాత ఇప్పుడు తాజాగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి మిత్రులను చేరదీస్తోంది బీజేపీ. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ , ఒడిశా నుంచి అధికార పార్టీలో చేరనున్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని

మిగతా 3వ పేజీలో...

## సొంత ముద్ర కోసం కవిత

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవలి కాలంలో రాజకీయంగా దూకుడుగా కనిపిస్తున్నాయి. దాదాపుగా ప్రతీ రోజూ ఏదో ఓ కార్యక్రమం పేరుతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. సహజంగా కవిత చేస్తున్న కార్యక్రమాలన్నీ బీఆర్ఎస్ కార్యక్రమలే అనుకుంటారు. నిజానికి కవిత బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. సొంతంగా తెలంగాణ జాగృతి పేరు మీదనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా మహిళా రిజర్వేషన్ల అంశానికి సంబంధించి జీవో నెంబర్ 3 మీద చేయబోయే ధర్నాను కూడా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు. జీవో నంబర్ 3కు వ్యతిరేకంగా శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద భారత జాగృతి ధర్నా నిర్వహించనుంది. బీఆర్ఎస్‌తో

మిగతా 2వ పేజీలో...



**బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పిలుపునిచ్చిన కార్యక్రమాలు చేయడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై విమర్శలు వస్తున్న తరుణంలో బీఆర్ఎస్ చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, ఇతర ముఖ్యనేతలంతా హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు కవిత వెళ్లలేదు.**

## కాళ్ల బేరానికి వచ్చిన అహంకారం

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : రాజకీయాలన్నాకా పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగొద్దు. అధికారం కోల్పోయినప్పుడు బాధపడొద్దు. తమిళనాడులో కరుణానిధి, జయలలిత రాజకీయాలు చేసినప్పుడు ఒకరినొకరు ఇబ్బంది పెట్టుకునేవారు. కోర్టుకు లాక్కునేవారు. జైలుకు ఈడ్చుకునేవారు. వారిద్దరి మరణం తర్వాత అక్కడ అలాంటి రాజకీయాలు దాదాపు కనుమరుగయ్యాయి. వారిద్దరూ బతికి ఉన్నంత కాలం పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేది. ఇలాంటి రాజకీయాలు మంచివి కావని వారికి చెబితే.. వారు వినిపించుకునేవారు కాదు.. అందుకే రాజకీయాల్లో ఉండేవారు పరిణతి, విజ్ఞత ప్రదర్శించాలని చెప్పేది.. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు తమిళనాడు తరఎ-ఎలోనే రాజకీయాలు చోటుచేసుకున్నాయి. ధర్నా చౌక్ ఎత్తేయడం.. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయించడం.. సొంత మీడియాలో అడ్డగోలుగా కథనాలు అచ్చేయడం.. ఇట్లా చెప్పుకుంటూ పోతే బొచ్చెడు.. ఇక అప్పటి పాలనలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి రూటే సపరేటు. "పాలమ్మి, పూలమ్మి సంపాదించిన" అని పదేపదే చెప్పే ఆయన.. తనకు ఎన్ని వేల కోట్ల ఆస్తి ఉందో మాత్రం చెప్పడు. చెప్పలేదు. అలాంటి ఆయన అప్పట్లో ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి మీద అగ్గిమీద

మిగతా 2వ పేజీలో...



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## 9న గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** గ్లోబల్ ట్రీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ రాబోయే గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024ని మార్చి 9న హైదరాబాద్లోని బంజారాహిల్స్ లోని ప్రతిష్టాత్మకమైన హయత్ ప్లేస్లో నిర్వహించనుంది. దీనికి సంబంధించిన కర్టెన్ రైజర్, పోస్టర్ లాంచ్ కార్యక్రమాన్ని సోమాజిగూడలోని తన కార్యాలయంలో నిర్వహించింది. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ ఆలపాటి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్. మల్లారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. అంతర్జాతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్ విద్యార్థుల జీవితాలను మార్చ గలదని, గ్లోబల్ కెరీర్ ఔట్లుక్ కలిగి ఉండాలనుకునే విద్యార్థులు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ఒకేచోట ప్రపంచంలో కలిగి ఉన్న అవకాశాలను గురించి తెలుసుకునే వీలును ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ కల్పిస్తుందన్నారు.

# గులాబీ బాస్‌కు మరో షాక్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. కేసీఆర్‌పై మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేసీఆర్‌కు ఘాటు లేఖను మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు రాశారు. మహారాష్ట్రలో పార్టీ ఆఫీసులకు అద్దె చెల్లింపు నిలిపివేసింది బీఆర్ఎస్ అధిష్టానం. మహారాష్ట్ర నేతల ఫోన్లు చేస్తుంటే బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని సమాచారం. మహారాష్ట్ర నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం ఫండింగ్ ఆపివేయడంతో పార్టీ కార్యక్రమాలు నిలిచిపోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ ఎన్సీపీ, కాంగ్రెస్‌నుంచి పలువురిని చేర్చుకుంది బీఆర్ఎస్. తాజా పరిణామాలపై ఆరుగురు కోఆర్డినేటర్లు సమావేశం అయ్యారు. బీఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర ద్రోహులుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తారో లేదో చెప్పాలని కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నారు. దీనిపై క్లారిటీ ఇవ్వాలని మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ కు లేఖ రాశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ నాయకుడు చక్రం తిప్పాలని టీఅర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) ను బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గా మార్చారు మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ పార్టీ అవతరించిన తరువాత తెలంగాణ కంటే మహారాష్ట్రపై ఎక్కువ ఫోకస్ పెట్టారు కేసీఆర్. గతంలో మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కారు దూసుకెళ్లింది. అక్కడి కొత్త పార్టీగా వచ్చిన మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్రలో బీఆర్ఎస్ బలమైన పార్టీగా మారుతుందని అనుకున్న అక్కడి ప్రతిపక్ష నేతలు సొంత పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు.

> దేశ రాజకీయాల్లో తెలంగాణ నాయకుడు చక్రం తిప్పాలని టీఅర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) ను బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గా మార్చారు మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ పార్టీ అవతరించిన తరువాత తెలంగాణ కంటే మహా-రాష్ట్రపై ఎక్కువ ఫోకస్ పెట్టారు కేసీఆర్. గతంలో మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కారు దూసుకెళ్లింది.



అయితే, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో కేసీఆర్ దేశ రాజకీయాలను పక్కకి పెట్టి రాష్ట్ర రాజకీయాలపై ఫోకస్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. మరి దేశ రాజకీయాల్లో తన సత్తా చాటాలని భావించిన కేసీఆర్ ఇప్పుడు మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలకు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి.తెలంగాణలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు మాజీ సీఎం కేసీఆర్. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను 16 స్థానాల్లో గెలిచి పార్లమెంట్ కు గులాబీ నేతలను పంపాలని ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే పలు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. కరీంనగర్- వినోద్ కుమార్, పెద్దపల్లి ? కొప్పుల ఈశ్వర్, మహబూబాబాద్ ? మాలోత్ కవిత, ఖమ్మం ? నామా నాగేశ్వరావు, మహబూబ్ నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్లను ఫైనల్ చేశారు. అయితే మిగతా స్థానాలపై కసరత్తు చేస్తున్నారు కేసీఆర్. త్వరలోనే అన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించనున్నారు.

## ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 12వ వార్డు రావినారాయణరెడ్డి కాలనీలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో అఖిల భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అధ్యక్షులు కాటి అరుణ, కార్యదర్శి వట్టి నవనీత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నీలమ్మ హాజరై మహిళా సంగం జెండాను ఎగురవేసి, స్వీట్స్ పంచు కొని శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలమ్మ మాట్లాడుతూ.. సమాజంలో మహిళల ప్రాముఖ్యతను వివరిస్తూ.. మహిళలు స్వశక్తితో ఎదిగి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారిపై జరుగుతున్న ఆకృత్యాలను గుండె ధైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు.

## టెన్త్ హాల్ టిక్కెట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

హాజరుకానున్నారు. మార్చి 18 నుంచి పరీక్షలు ప్రారంభంకానుండగా.. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలుముగియనున్నాయి. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి.

**పదోతరగతి హాల్‌టికెట్లు ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి..**

- పదోతరగతి హాల్‌టికెట్ల కోసం అభ్యర్థులు మొదట అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలి
- అక్కడ హోంపేజీలో హాల్‌టికెట్లకు సంబంధించి లింక్‌పై క్లిక్ చేయాలి.
- తర్వాత వచ్చే పేజీలో పదోతరగతి రెగ్యులర్, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, ఒకేషనల్ విద్యార్థుల హాల్‌టికెట్లకు సంబందించిన లింక్స్ కనిపిస్తాయి.



- అక్కడ అడిగిన వివరాలు నమోదు చేసి, డాబీఎఎతిబి బటన్ మీద క్లిక్ చేయాలి.
- తర్వాతి పేజీలో పదోతరగతి హాల్‌టికెట్‌ను కంప్యూటర్ స్క్రీన్ మీద కనిపిస్తుంది.
- విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింటవుట్ తీసుకోండి. షెడ్యూలు ప్రకారం మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

## 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

**న్యూ డిల్లీ - ప్రభాతసూర్యుడు :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణ లో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా.. వీటిలో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది కాంగ్రెస్ పార్టీ. నల్గొండ - కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, జహీరాబాద్ - సురేశ్ షెట్కర్, చేవెళ్ల - సునీతా మహేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే వంశీచందర్‌రెడ్డి ల పేర్లను ఫైనల్ చేసింది కాంగ్రెస్ అధిష్టానం.




## శివోహం.. శివోహం

మొదటిపేజీ తరువాయి..

మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత పునః నిర్మించిన వేయి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి




ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్తేశ్వర స్వామి ఆలయాల్లోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

## సొంత ముద్ర కోసం కవిత

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేకుండా ఈ ఆందోళనను నిర్వహించనున్నారు. కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్ పిలుపు మేరకు ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా కేవలం తన సంస్థ వేదికగా వేరే కార్యక్రమాలు నిర్వహిస్తుండటం రాజకీయవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలని గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూడా భారత జాగృతి ఆధ్వర్యంలోనే చేపట్టారు. ఇందులో బీఆర్ఎస్, సీపీఐ,సీపీఎం నాయకులు పాల్గొన్నప్పటికీ కార్యక్రమం మాత్రం భారత జాగృతి ఆధ్వర్యంలోనే సాగింది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పిలుపునిచ్చిన కార్యక్రమాలు చేయడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై విమర్శలు వస్తున్న తరుణంలో బీఆర్ఎస్ చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, ఇతర ముఖ్యనేతలంతా హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు కవిత వెళ్లలేదు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహించింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనల్లో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కవిత కనిపించలేదు. ఇదే సమయంలో చిన జీయర్ స్వామితో భేటీ అయ్యారు. అసెంబ్లీ



ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలన్న డిమాండ్ ను కూడా కవిత తెరపైకి తెచ్చారు. ఈ డిమాండ్ పూర్తిగా బీఆర్ఎస్‌కు సంబంధం లేకుండా.. తెలంగాణ జాగృతిపేరు మీదనే నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమవేశాలు కూడా నిర్వహించారు. కవిత చేసే రాజకీయం జాగృతి పేరు మీదనే ఉంది. బీఆర్ఎస్ తో సంబంధం లేదన్నట్లుగా ఆమె చేస్తున్న రాజకీయం.. ఏదో తేడా ఉందన్న విషయం హాట్ టాపిక్ గా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పోటీ చేసే అవకాశం లేదని ఇప్పటికే క్లారిటీ వచ్చింది.

## సుధామూర్తి రాజ్యసభకు నామినేట్



**న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు :** ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాప కుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## గులాబీ గుంపులో గుబులు

మొదటిపేజీ తరువాయి..

ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. క్యాడర్‌లో జోష్ నింపేందుకు చెప్పిన మాటలు బూమరాంగ్ అయినట్లు కనిపిస్తోంది. 'ఎన్టీఆర్ అంతటి నేతకే తప్పలేదు మనమెంత' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అంటే కేసీఆర్ పూర్తిగా చేతులు ఎత్తేశారా అన్న అనుమానం క్యాడర్‌లోకి వెళ్లింది. కానీ కేసీఆర్ ఉద్దేశం తాత్కాలికమే అని, కానీ అది క్యాడర్‌కు కరెక్టుగా కన్వే కాలేదు..చంద్రశేఖర్‌రావు గురువు చంద్రబాబు నాయుడు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్నాడు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పడిలేచిన కెరటంలా ఓడినా.. మళ్లీ గెలుస్తున్నాడు. ఓడినప్పుడు కుంగిపోవడం లేదు. కసిగా పనిచేస్తున్నారు. క్యాడర్ చేజారకుండా చూసుకుంటున్నారు. వైఎస్సార్ హయాంలో రెండుసార్లు ఓడిపోయారు. తర్వాత 2014లో పార్టీని అధికారంలోకి తెచ్చారు. 2019లో జగన్ చేతిలో ఓడిపోయారు. 2024లో మళ్లీ అధికారమే లక్ష్యంగా కసిగా పనిచేస్తున్నారు. 74 ఏళ్ల వయసులో జగన్ జైల్లో పెట్టినా కుంగిపోలేదు. కానీ, కేసీఆర్ ఒక్క ఓటమికే పూర్తిగా కుంగిపోయినట్లు కనిపిస్తున్నారు. అదే ఆ పార్టీకి మైనస్‌గా మారుతోంది.ఇప్పటికైనా కేసీఆర్ వేదాంతం మాటలు వీడి.. చంద్రబాబు తరహాలో పడిలేచిన కెరటంగా పార్టీని కాపాడుకుని, వచ్చే ఎన్నిల్లో అధికారంలోకి రావడానికి ప్రయత్నించాలని పొలిటికల్ ఎనలిస్టులు సూచిస్తున్నారు. అలాకాకుండా నైరాశ్యంలో ఉంటే.. పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరిస్తున్నారు.

## కాళ్ల బేరానికి వచ్చిన అహంకారం

మొదటిపేజీ తరువాయి..

గుగ్గిలమయ్యాడు. మల్లారెడ్డి భూ అక్రమాలు వెలికి తీయడమే రేవంత్ రెడ్డి చేసిన పాపం. దానిని దృష్టిలో పెట్టుకొని మల్కాజ్ గిరి ఎంపీ స్థానానికి రాజీనామాకు నువ్వు సిద్ధమా? నేను సిద్ధమే అంటూ తొడగొట్టాడు. బహిరంగంగా సవాల్ విసిరాడు. రేవంత్ రెడ్డిని అత్యంత దారుణంగా అవమానించాడు. సీన్ కట్ చేస్తే తొడగొట్టిన మల్లారెడ్డి ప్రతిపక్ష స్థానంలోకి వెళ్ళాడు. చీత్కరింపులు ఎదుర్కొన్న రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాడు..ఇక అదిగో అప్పటినుంచి మల్లారెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. అప్పట్లో తనకు దోస్త్ అని చెప్పినప్పటికీ రేవంత్ ఒప్పుకోలేదు. పల్లెత్తు మాట కూడా అనలేదు.. అప్పట్లో తాను మోపిన అభియోగాల సంగతి చూడండి అంటూ అధికారులను పురమాయించాడు.



ఇంకేముంది వారు యాక్షన్ మొదలుపెట్టారు.. సవాల్ చేసిన మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు పంపించారు. ఇటీవల ఒక రోడ్డును నేలకూల్చారు. ఆయన అల్లుడు భవనాన్ని పడగొట్టారు. రికార్డుల ప్రకారం అది చెరువు పరిధిలోదట. అంటే ఇన్ని రోజులు అధికార పార్టీలో ఉన్నాడు కాబట్టి చెల్లుబాటయింది. కానీ ఇప్పుడు అలా కాదు కదా.రేవంత్ దాడులతో మల్లారెడ్డి భయపడ్డాడు. వెంటనే రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి దగ్గరికి వెళ్ళాడు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో రాయబారాలు మొదలుపెట్టాడు. రేవంత్ ను జర కల్పిండయ్యా అంటూ చేతులెత్తి మొక్కాడు.. నన్ను ఇబ్బంది పెట్టకుండా చూడాలి అంటూ వేడుకున్నాడు. అవసరమైతే నేను, నా అల్లుడు కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని రాయబారం పంపాడట.. మరి దానికి రేవంత్ ఎస్ అంటాడా? నో అంటాడా? కాలమే సమాధానం చెప్పాలి..

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# తెలంగాణ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, రుద్రమదేవిలా మహిళలు పోరాటం చేయాలన్నారు. నారీ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.' అని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.



# పెరగనున్న గ్రూప్ 2, 3 పోస్టులు

హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు :
తెలంగాణలోని నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్రంలో గ్రూప్-2, 3 ఉద్యోగ ఖాళీల సంఖ్య పెరగనుంది. గతంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా మరిన్ని ఖాళీలు చేర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. వివిధ విభాగాల వారీగా ప్రస్తుతం ఉన్న, వచ్చే ఏడాదిలోగా ఏర్పడనున్న ఖాళీలను గుర్తించాలని సూచించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెంటనే అందించాలని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఈమేరకు విభాగాధిపతులకు లేఖ రాశారు. ఈ ఏడాదిలో జరగనున్న గ్రూప్-2, 3 పోస్టుల రాతపరీక్షలకు ముందుగానే అదనపు ఖాళీలపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని, పోస్టుల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నట్లు ఉద్యోగార్థులు భావిస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ 2022లో విడుదల చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మొత్తం 783 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు రాతపరీక్షల తేదీలు గతేడాది నుంచి మూడుసార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు




టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3లో 1388 పోస్టులకు ఈ ఏడాది నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ షెడ్యూలు ఖరారు చేసింది. ప్రస్తుత నోటిఫికేషన్లలోనే ఉద్యోగాల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పరీక్షలు జరిగే వరకు పోస్టుల సంఖ్యలో మార్పులు చేర్పులకు అవకాశాలున్నట్లు కమిషన్, ప్రభుత్వం భావిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎదురయ్యే న్యాయసమస్యలపై సమాలోచనలు జరుపుతున్నాయి. ఈక్రమంలో వచ్చే ఏడాదిలోగా ఏర్పడనున్న ఖాళీలతో పాటు అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తే వచ్చే అదనంగా వచ్చే పోస్టులపైనా కసరత్తు జరుగుతోంది.

# చెన్నై ఐఐటీలో కేటీఆర్ స్పీచ్

చెన్నై, - ప్రభాతసూర్యుడు :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్.. మంచి రాజకీయ నాయకుడే కాదు.. ఇతరులను ప్రభావితం చేసే కమ్యూనికేటర్ కూడా. ఈయనకు రాజకీయ పరమైన అంశాలపైనే కాకుండా, ఇతర అంశాలపై లోతైన అవగాహన ఉంది. అందుకే ఆయనకు నేషనల్, ఇంటర్నేషన్ సంస్థలు సైతం కీలక స్పీచ్ ఇవ్వాలని ఇన్విటేషన్ పంపుతుంటాయి. తాజాగా మ-రోసారి ఆయన కు కీలక ఆహ్వానం అందింది.దేశంలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మొదటి వరుసలో నిలిచే ఐఐటి మద్రాస్ కేటీఆర్ ను తమ విద్య సంస్థలో జరుగబోయే సమ్మిట్ అనే ప్రముఖ కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంట్రపెన్యురల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటి మద్రాస్ లో ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్ కు దేశ విదేశాల నుంచి అంట్రపెన్యురల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది.కేటీఆర్ కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యురల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్ కు పంపిన ఆహ్వానంలో ఐఐటి మద్రాస్ కోరింది. ఐఐటి మద్రాస్ విద్యార్థులు ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే



అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంలో నిలిచింది. శని, ఆదివారాలలో జరగనున్న ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కేటీఆర్ కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఈసారి ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్ సి ఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.ఇక పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో కేటీఆర్ తెలంగాణ లో వరుస సభలు, సమావేశాలను నిర్వహిస్తూ గెలుపు వ్యూహాలపై కసరత్తులు చేస్తున్నారు. ఒకవైపు బీజేపీ, మరోవైపు కాంగ్రెస్ లీడర్ల నుంచి తీవ్ర పోటీ తట్టుకుంటూ ఎన్నికలకు రెడీ అవుతున్నారు. అయితే ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి బీఆర్ఎస్ లో జోష్ నింపాలని భావిస్తున్నారాయన.

# టిక్కెట్ ఇవ్వకపోతే వెళ్లిపోతా

మొదటిపేజీ తరువాయి..
శ్రేణులకు టచ్‌లో ఉంటున్నారట. ఇప్పటికే రెండు సార్లు ఎంపీ టికెట్‌ను పసునూరి దయాకర్‌కు ఇచ్చిందని, ఈసారి తనకే కేటాయించాలని అరూరి రమేశ్ పట్టుబడుతునట్లు తెలుస్తోంది. అయితే వరంగల్ ఎంపీ సీటు కోసం కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కావ్యతో పాటు మరి కొందరు నేతలు పోటీ పడుతున్నారు. దీంతో ఆరూరి రమేష్ ఒకింత అసంతృప్తికి లోనయినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బిజెపి కీలక నేతలకు టచ్‌లోకి వెళ్లారు. పార్లమెంట్ సీటు విషయంలో బీఆర్ఎస్ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో...అరూరి రమేష్ చూపు బీజేపీ వైపు మళ్లినట్లు సమాచారం. కాషాయ పార్టీ నుంచి ఆరూరి రమేష్ సీటును కన్ఫాం చేసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. టిఆర్ఎస్ అధిష్టానం ఆరూరి రమేశ్‌ను వదులుకోవడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. రమేశ్ పార్టీని వీడకుండా ఉ ండేలా సీనియర్ నేతలు మంతనాలు జరుపుతున్నారు. బిఆర్ఎస్ నుంచి పార్లమెంట్ వరంగల్ స్థానం నుంచి పోటీ చేయడమా ? లేదంటే గులాబీ పార్టీకి రాజీనామా చేసి...కాషాయ పార్టీ నుంచి బరిలో దిగాలా అని అనుచరుల అభిప్రాయాన్ని తీసుకుంటున్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఐదు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ దే బలంవరంగల్ పార్లమెంట్ పరిధిలో వరంగల్



తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, భూపాలపల్లి నియోజకవర్గాలున్నాయి. ఒక్క స్టేషన్ ఘన్ పూర్ మినహా...అన్ని స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, రామ మందిర నిర్మాణం, ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మాతో...లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించవచ్చని లెక్కలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ఛరిష్మా ఎక్కువగా ఉ ందని...అందుకే బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, చింతా సాంబమూర్తి, మాజీ డీజీపీ కృష్ణప్రసాద్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. బిజెపి అధిష్టానం మాత్రం ఈ టికెట్‌ను పెండింగ్‌లో పెట్టింది. దీంతో ఆరూరి రమేష్ కోసమే టికెట్ పెండింగ్ పెట్టిందా అన్న ప్రచారం జరుగుతోంది. ఎంపీ టికెట్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతుండటంతో...బీజేపీకి టికెట్ ఎవరికి దక్కుతుందన్నది ఉత్కంఠ రేపుతోంది.

# బెంగాల్ బరిలో బౌలర్!

## బీజేపీ నుంచి భారత క్రికెటర్ షమీ పోటీ?

కోల్‌కత్తా, ప్రభాతసూర్యుడు :
టీమిండియా చెందిన మరో స్టార్ క్రికెటర్ రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. భారత్ వేదికగా జరిగిన ప్రపంచకప్‌లో అద్భుత బౌలింగ్‌తో అదరగొట్టిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. షమీ బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో షమీ పశ్చిమ బెంగాల్ నుంచి పోటీ చేయనున్నట్లు పేర్కొన్నాయి. ఇటీవలే షమీ గురించి మోదీ ట్వీట్ చీలమండ గాయం కారణంగా క్రికెట్ కు దూరంగా ఉన్న భారత పేసర్ మహమ్మద్ షమీ తనకు లండన్‌లో జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైందంటూ సోషల్ మీడియా వేదికగా ఫొటోలను పంచుకున్నాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన ఆపరేషన్ విజయవంతంగా జరిగిందని, కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని షమీ చెప్పాడు. అయితే ఈ విషయంపై ప్రధాని స్పందించారు. శస్త్రచికిత్స చేయించుకున్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ త్వరగా కోలుకోవాలని భారత ప్రధాని మోదీ ఆకాంక్షించారు. షమీ వీలైనంత త్వరగా గాయం నుంచి కోలుకొని దేశం తరపున ఆడాలని కోరుకుంటున్నానని ఆయన ట్వీట్ చేశా-రు.గత నవంబరులో ప్రపంచకప్ ఫైనల్‌లో



చివరి మ్యాచ్ ఆడాడు షమ్మీ. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌తో పాటు దక్షిణాఫ్రికా పర్యటనకు దూరమయ్యాడు అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు కూడా అందుబాటులోకి రాలేదు. గాయం కారణంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌కు అతనికి విశ్రాంతి ఇచ్చారు. జనవరి చివరి వారంలో లండన్‌లో కొన్ని చీలమండ ఇంజెక్షన్లు తీసుకున్న షమి తేలికపాటి పరుగులు సాధన చేశాడు. అయితే 3 వారాల తర్వాత ఇంజెక్షన్ల ప్రభావం పూర్తిగా తగ్గిపోవడంతో నొప్పి మళ్లీ తిరగబెట్టింది. ఇక శస్త్రచికిత్స మినహా మరే మార్గంలేదని బీసీసీఐ వర్గాలు చెప్పాయి. నొప్పితోనే ప్రపంచకప్ ఆడిన షమి ఆ ప్రభావం మ్యాచ్‌లపై పడనివ్వలేదని సమాచారం..



### కష్టాల ప్రయాణం చేసి

ఒకప్పుడు భార్య పెట్టిన గృహ హింస కేసు, వ్యక్తిగత జీవితంలో ఆటుపోట్లు, కోర్టు సమన్లు ఆత్మహత్య చేసుకొందామన్న ఆలోచనలు రోడ్డు ప్రమాదం ఇలా ఒకటా రెండా షమీని సమస్యలు చుట్టుముట్టాయి. అయినా షమీ వెనక్కి తగ్గలేదు. ఇంకా దృఢంగా తయారయ్యాడు. చాలాకాలం వరకు జట్టులో చోటు దొరకకపోయినా కుంగిపో లేదు. తానేంటో నిరూపించుకోవాలన్న కసితో తీవ్రంగా సాధన చేశాడు. దానికి తగ్గ ఫలాలను అందిస్తున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూ లో తన కుటుంబం గురించి మీడియా తో పంచుకున్నాడు. తన కుమార్తె ఐరాను కలుసుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తంచేశాడు. కుటుంబ విభేదాల వల్ల కొన్నాళ్లుగా షమీ తన భార్య హసిన్ జహాన్‌కు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కుమార్తెను చూడటానికి, మాట్లాడటానికి తనను అనుమతించడం లేదని, కొన్ని సందర్భాల్లో మాత్రమే మాట్లాడుతున్నానని తెలిపాడు. ఎవరూ తన కుటుంబాన్ని, పిల్లలను కోల్పోవాలనుకోరు. కానీ కొన్ని పరిస్థితులు మన చేతుల్లో ఉండవు అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఆరోగ్యంగా ఉంటూ అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నాడు.

# పాలమూరులో ఎన్నికల కోడ్ నిలిచిన గృహజ్యోతి

మహబూబ్‌నగర్, ప్రభాతసూర్యుడు :
రాష్ట్రమంతా గృహజ్యోతి పథకం అమలు జరుగుతుంటే ఆ జిల్లాలో మాత్రం వాయిదా పడింది. మిగిలిన ప్రాంతాల్లో లబ్ధిదారులు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతుంటే పాలమూరు జిల్లా ప్రజలు మాత్రం మరో మూడు నెలలు ఆగాల్సిందే. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో కొత్త పథకాలు అమలు నిలిచిపోయింది. జీరో బిల్లులు కాకుండా గతంలో మాదిరిగానే పాలమూరు జిల్లా ప్రజలు ఎన్ని యూనిట్ల విద్యుత్ వాడుకుంటే అంతకు బిల్లు కట్టాల్సిందే. ఉ మ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉచిత కరెంట్ పథకం అమలునకు ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. ఫిబ్రవరి 27న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ కొత్త పథకాలు అమలు చేసేందుకు వీలు లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి జీరో బిల్లును ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మినహా మిగతా ప్రాంతాల్లో పథకం అమలుకు విద్యుత్ శాఖ శ్రీకారం చుట్టింది.గత నెల 27 నుంచి ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఉపఎన్నికల కోడ్ అమలులో ఉంది. మార్చి 28న ఎన్నికల జరుగుతాయి. ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు చేస్తారు. ఈ ఎన్నికల కోడ్ నడుస్తుండగానే లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో మరో మూడు నెలల పాటు ఉచిత కరెంట్ పథకానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బ్రేక్ పడే అవకాశం ఉంటుంది. ఇతర జిల్లాలో ఈ పథకం కొనసాగుతుంటుంది. కానీ పాలమూరు జిల్లాలో మాత్రం అమలు సాధ్యం కాదు. ఇతర జిల్లాలో పథకం అమలుతో లబ్ధిదారులు సంతోషంగా ఉంటే ఉమ్మడి జిల్లాలో మాత్రం పథకం అమలు కాక ప్రజలు నిరాశలో పడ్డారు. కోడ్ ఉండే మూడు నెలలు బిల్లులు ఉమ్మడి జిల్లా ప్రజలు కట్టాల్సిందేనని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ మూడు నెలలు





బిల్లులకు సంబంధించి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూస్తున్నామని అంటున్నారు. బిల్లులు కట్టకుండా వదిలేస్తారా లేక రిఫండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తారా వేచి చూడాల్సిందే. ఎన్నికల కోడ్ ఉన్నంత వరకు ఉమ్మడి జిల్లాలో విద్యుత్ బిల్లులు యథావిధిగా రానున్నాయి. ఇతర జిల్లాలో మాదిరిగా జీరో బిల్లులు మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుత్ సిబ్బంది ఇవ్వలేరని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# విమానాశ్రయంలో షాకింగ్ ఘటన

## విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో ఊడిపోయిన టైర్

శాన్ ఫ్రాన్సిస్కో - ప్రభాతసూర్యుడు : అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్ర-యంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో దాని టైర్ ఊడిపోయింది అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.235 మంది ప్రయాణికులు 14 మంది సిబ్బందితో గురువారం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి జపాన్‌కు బయల్దేరింది. ఈ క్రమంలో విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ల్యాండింగ్ గేర్‌లో ఎడమవైపు ఉన్న ఆరు చక్రాల్లో ఒకటి ఊడి కిందపడిపో యింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని అత్యవస రంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానం లాస్




ఏంజెల్స్ లో సురక్షితంగా ల్యాం డ్ అయ్యింది.అదృష్టవశాత్తు విమానంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఘటనపై ఎయిర్‌లై-న్స్ సంస్థ కూడా స్పందించింది. ఇలాంటి సందర్భాల్లో సురక్షితం గా లాండయ్యేలా విమానాన్ని డిజైన్ చేసినట్లు వెల్లడించింది. అయితే, ఊడిన విమానం టైర్ శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్ర-యంలోని పార్కింగ్ ప్రదేశంలో ఉన్న కార్లపై పడింది. దీంతో పలు కార్లు ధ్వంసమయ్యాయి.

# ఎన్డీయేకి పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి..
బిజూ జనతాదళ్ పై చర్చలు జోరందుకున్నాయి. ఈమేరకు ఢిల్లీ వేదికగా జరిగిన చర్చలు ఫలించాయి. 2018లో ఏపీకి నిధుల అంశంలో ఎన్డీయేతో విభేదించి చంద్రబాబు నాయడు కూటమి నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరిగింది. తామైతే మిత్రుల్ని వదులుకోలే దని.. చెబుతూ వచ్చారు. ఇక, తాజాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ, పాత మిత్రుల మధ్య పొత్తు రెన్యువల్ అయ్యింది. ఇప్పుడు సీట్ల పంచాయితీ తేలాల్సి ఉంది.బీహార్‌లో బీజేపీ తొలి విజయం సాధించింది. ప్రతిపక్షాల ఐక్యత సాధనకు రూపశిల్పి అయిన నితీష్ కుమార్ పార్టీ ఏఆజ విపక్ష కూటమికి దూరమై తిరిగి ఔఆంలోకి వచ్చింది. యూపీలో, పశ్చిమ యూపీ రాజకీయాలపై మంచి ప్రభావం చూపిన ఆర్ఎల్డీ కూడా ఎన్డీయేలో చేరగా, కర్ణాటకలో జేడీఎస్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో బీజేపీ కూడా



విజయం సాధించింది. ఇది ఎన్డీయేలోకి వచ్చే పార్టీల వ్యవహారం. చిన్న స్థాయిలో కూడా ఇతర పార్టీలకు చెందిన నేతలను తమ గూటికి చేర్చుకునేందుకు బీజేపీ రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది.మహారాష్ట్ర నుంచి అరుణాచల్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వరకు చాలా మంది ఇతర పార్టీల నేతలు ఇటీవలి కాలంలో బీజేపీలో చేరారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్‌ను వీడగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తపస్ రాయ్ టీఎంసీని వీడి బీజేపీలో చేరారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బీహార్‌లో ఆర్జేడీ, అరడజనుకు పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటివరకు బీజేపీలో చేరారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## పుణ్య స్నానాలకు పోటెత్తిన భక్తులు

### -ట్రాఫిక్ జామ్

**జగిత్యాల - ప్రభాతసూర్యుడు :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలంలోని కోటి లింగాల గోదావరి నదికి భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో కోటిలింగాలకు వెళ్లే దారిలో ట్రాఫిక్ జామ్ అయింది. ఉదయం నుంచి వేలాదిమంది వివిధ వాహనాలలో కోటిలింగాలకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ పార్వతి కోటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు.



# సంపాదకీయమ్..

## డీఎంకే తీరు మారదా...

సనాతన ధర్మాన్ని డెంగ్యూ, చికెన్ గున్యా గా అభివర్ణించి.. ఏగంగా సుప్రీంకోర్టుతో చివాట్లు తిన్నాడు తమిళనాడు డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్. చివరికి తన వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేశాడు. దీనిపై బిజెపి గాయి గాయి చేసింది. డీఎంకే తీరును తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తూర్పార పట్టారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యల రగడ సద్దుమణగక ముందే ఆ పార్టీ సీనియర్ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది.. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సుప్రీమ్ కోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో సనాతన ధర్మం చికెన్ గున్యా, డెంగ్యూ లాంటిదని దానిని నిర్మూలించాలని స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై నమోదైన పిటీషన్ మీద విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ ల నుండు రక్షణ కోరుతూ అతను దాఖలు చేసిన పిటిషన్ మీద ధర్మాసనం విన్న వాదనల నేపథ్యంలో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యలు చేసింది.ఒక రాష్ట్రానికి మంత్రి అయ్యుండి ఇవేం వ్యాఖ్యలని స్టాలిన్ పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అతను బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాడని, అతను చేసే వ్యాఖ్యలు ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది తెలీదా అంటూ ప్రశ్నించింది. భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛ కింద ఉన్న హక్కులను ఉదయనిధి దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది సుప్రీమ్ కోర్ట్." జైశ్రీరామ్, భారతమాత అనే బిజెపి సిద్ధాంతాలను తమిళనాడు ఎన్నటికీ అంగీకరించబోదు. భారత్ ఎన్నడూ ఒక దేశంగా లేదు. వివిధ ఆచారాలు, సంస్కృతులతో కూడిన ఒక ఉపఖండం. ఒక దేశమంటే ఒక భాష, ఒక సంప్రదాయం, ఒక సంస్కృతి ఉంటుంది. అలాంటి లక్షణాలు ఉంటేనే ఏదైనా ఒక దేశం అవుతుంది.. భారత్ ఒక్క ఉపఖండం. తమిళం అనేది ఒక జాతి, ఒక దేశం కూడా. అదేవిధంగా మలయాళం అనేది ఒక భాష, ఒక జాతి, ఒక దేశం. ఇలాంటి అన్ని జాతుల సమాహంతో భారత్ ఏర్పాటయింది. కాబట్టి భారత్ అనేది ఒక దేశం కాదు.. తమిళనాడు, కేరళ, ఢిల్లీ, ఒడిశా వంటి రాష్ట్రాలు స్థానిక సంస్కృతిలను కలిగి ఉంటాయి. మణిపూర్ లో కుక్క మాంసం తినడం ఒక స్థానిక సంస్కృతి. కాశ్మీర్లో కూడా ఒక రకమైన విధానం ఉంటుంది. అలాంటప్పుడు ప్రతి ఒక్క సాంస్కృతి గుర్తించాలి. ఒక సామాజిక వర్గం ఒక జంతువు మాంసాన్ని తింటే.. దాన్ని కూడా గుర్తించాలి. అందులో మీకు వస్తున్న సమస్య ఏమిటి? మిమ్మల్ని తినమని చెప్పలేదు కదా? భిన్నత్వాలను గుర్తించలేని వారు ఒక దేశంగా ఎలా పేర్కొంటారని" రాజా పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే ఉండదని ప్రధానమంత్రి వ్యాఖ్యలు చేశారు. దానికి ప్రతిగా రాజా కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. "తమిళనాడులో డీఎంకే ఉండదని మోడీ చెప్పారు. అలాంటప్పుడు భారతదేశం కూడా ఉండదు. బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మళ్లీ వారు అధికారంలోకి వస్తే రాజ్యాంగం ఉండదు. రాజ్యాంగం లేకుంటే భారతదేశం కూడా ఉండదు. భారతదేశం లేకుంటే తమిళనాడు రాష్ట్రం తమిళనాడు గా ఉండదు. మేము బయటికి వెళ్లిపోతాం. మోడీ ఇదే కోరుకుంటున్నారా? భారతదేశానికి ఇదే ముఖ్యమా? రాముడికి శత్రువు ఎవరు? సీతతో కలిసి రాముడు అడవులకు వెళ్లాడని మా తమిళ్ టీచర్ చెప్పారు. అతను వేటగాడని అంగీకరించాడు. సుగ్రీవుడు, విభీషణుడిని సోదరులుగా ఒప్పుకున్నాడు. నాకు రామాయణం తెలియదు. రాముడు అంతకన్నా తెలియదు. నేను దానిని నమ్మను" అని రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు.రాజా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బిజెపి నాయకులు స్పందిస్తున్నారు. "డీఎంకే ఎంపీ రాజా మాట్లాడిన మాటలు మావోయిస్టు సిద్ధాంతాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే సమర్థిస్తారా? సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని గతంలో ఉదయనిది స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాజా కూడా అలానే మాట్లాడుతున్నారు. వీరి మాటలు ద్వారా దేశ విభజనకు పిలుపునిస్తున్నారా" అని బిజెపి నాయకులు రవిశంకర్, అమిత్ మాలవ్య మండిపడ్డారు. రాజా చేసిన వ్యాఖ్యల పట్ల ఇండియా కూటమిలోని నాయకులు మౌనం పాటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మరోవైపు రాజా చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియ శ్రీనేత్ స్పందించారు. ఆయన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. రాముడు అందరివాడన్నారు. కులమతాలు, ప్రాంతాలకు ఆయన అతీతుడని ఆమె పేర్కొన్నారు.ఉదయనిధి చేసిన వ్యాఖ్యల పట్ల బీజేపీ మాత్రమే కాకుండా మిత్ర పక్షం కాంగ్రెస్ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. . ఆ వ్యాఖ్యలు అతని వ్యక్తిగతం అని, వాటితో కూటమికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఇంత జరుగుతున్నప్పటికీ స్టాలిన్ మాత్రం తన స్టాండ్ మీదనే ఉన్నాడు. పార్లమెంట్ ప్రారంభోత్సవానికి ద్రౌపది ముర్మును ఎందుకు ఆహ్వానించలేదని, ఆమె గిరిజన మహిళా, వితంతు మహిళా కావడం వల్లే మోడీ ఆమెను ఆహ్వానించలేదని అన్నారు, ఇలాంటి వివక్షను ప్రోత్సహించే సనాతన ధర్మాన్ని ఎందుకు గౌరవించాలని ప్రశ్నించాడు.


## ప్రభుత్వం దృష్టికి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు

### -మహిళా దినోత్సవం వేడుకల్లో రాములు నాయక్



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** సూర్యదయానికి ముందే మహానగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న మహిళ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికుల కోసం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాములు నాయక్, సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవులు హాజరై కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. నగరం కాడ నిద్రలో ఉన్న సమయంలో విధులకు హాజరై నగరాన్ని శుభ్రపరుస్తూ వ్యాధులను ప్రబలకుండా అడ్డుకుంటున్న మహోన్నత వ్యక్తులు పారిశుద్ధ కార్మికులని అన్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే వీధిలోకి హాజరు కావాలంటూ తమపై ఒత్తిడి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేయగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఎన్నోఏలుగా కాంట్రాక్ట్ పరిధిలో చేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరగా ప్రభుత్వం తో మాట్లాడతామని వారు కార్మికులకు హామీ ఇచ్చారు.

# వేయిస్తంభాల గుడి పునరుద్ధరణ



**వరంగల్, ప్రభాతసూర్యుడు :** కాకతీయుల శిల్ప కళా వైభవం అద్భుతమని.. వేయి స్తంభాల గుడి కట్టేందుకు 72 ఏళ్లు పట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం వేయి స్తంభాల గుడిని కుటుంబ సమేతంగా ఆయన దర్శించుకున్నారు. ఆలయంలో పునఃనిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కిషన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. యాగశాలలో శాంతి హోమం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏఎస్ఐ అధికారులు తమ పరిధి, పరిమితుల మేరకే పని చేస్తారని.. వీటి కారణంగా నిర్మాణం కాస్త ఆలస్యమైన మాట వాస్తవమేనని అన్నారు. దేశ చరిత్రలో కాకతీయుల పాలనా కాలం స్వర్ణయుగం వంటిదన్నారు. వ్యవసాయం నుంచి కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, చేతి వృత్తులకు వారు ఇచ్చిన ప్రాధాన్యత ఇప్పటివరకూ రీసెర్చ్ టాపిక్ అని పేర్కొన్నారు. అలాంటి కాకతీయుల కళా వైభవానికి వేయి స్తంభాల గుడి మచ్చుతునక అని కొనియాడారు. తాజాగా, పునఃనిర్మాణం చేసిన వేయి స్తంభాల గుడి కల్యాణ మండపంలో 132 స్తంభాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.1324 - 25లో తుగ్లక్ సైన్యం దాడిలో ఈ మందిరం కొంతమేర ధ్వంసం అయ్యిందని.. సూర్య, వాసుదేవ విగ్రహాలను సైతం తుగ్లక్ సైన్యం తీసుకెళ్లిందని కిషన్ రెడ్డి అన్నారు. 'మధ్యయుగం కాలంనాటి ఈ గుడి.. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కేంద్రంగా ప్రత్యేకత చాటుకుంది. కల్యాణ మండపం ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు 2006లో కూల్చేశారు. ఆ తర్వాత ప్రాజెక్టులపై సమీక్ష సందర్భంగా దీనిపై ప్రత్యేక దృష్టి సారించాను. 2006 నుంచి దీని పునరుద్ధరణ ప్రక్రియ ప్రారంభమైనా అది నత్తనడకన సాగింది. వెయ్యి స్తంభాల మండపం పునరుద్ధరణ ఓ ఛాలెంజింగ్ టాస్క్.' అని పేర్కొన్నారు. ప్రధానిగా మోదీ పగ్గాలు చేపట్టాకు ఏఎస్ఐకు నిధులు వచ్చాయని.. దీంతో పనులు వేగవంతం అయ్యాయని చెప్పారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఆలయ నిర్మాణంలో విశేష అనుభవం ఉన్న కళాకారులను తీసుకురావడం, వారి సహాయంతో డాక్యుమెంటేషన్ ఆధారంగా ఆలయ పునరుద్ధరణ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు.

ధ్వంసమైన పిల్లర్ల స్థానంలో బ్లాక్ గ్రానైట్ తో అచ్చం పాతవాటిలా ఉండే స్తంభాలను తయారు చేశారని వివరించారు. నిర్మాణం దాదాపుగా పూర్తయిందని మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. శివరాత్రి సందర్భంగా భక్తులకు అంకితం చేయాలనే నేడు ప్రారంభోత్సవం చేశామన్నారు.వెయ్యి స్తంభాల గుడిలోని కల్యాణ మండపాన్ని తొలిగించిన పురావస్తు అధికారులు 2006 నుంచి పనులు చేపట్టారు. ఒకట్రెండు ఏళ్లలో పనులు పూర్తవుతాయని భావించినా అలా జరగలేదు. ఈ పనులను అప్పట్లో తమిళనాడుకు చెందిన స్థపతి శివకుమార్ కు అప్పగించారు. కేంద్ర పురావస్తు శాఖ నుంచి దాదాపు రూ.7.5 కోట్లు మంజూరు కాగా.. ఆయన పనులు మొదలుపెట్టారు. అయితే, నిధులు సరిగ్గా విడుదల కాక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఈ పనులకు మోక్షం కలగలేదు. ఈ క్రమంలో రెండేళ్ల కిందట ములుగు జిల్లా రామప్ప టెంపుల్ యునెస్కో గుర్తింపు పొందిన క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పనుల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం గతంలో ఖర్చైన నిధులతో సంబంధం లేకుండా మరో రూ.15 కోట్లు మంజూరు చేశారు. దీంతో స్థపతి కుమార్ ఆధ్వర్యంలో మరో 70 మంది శిల్పులు పని మొదలుపెట్టారు. రెండేళ్లు శ్రమించి కల్యాణ మండపాన్ని తీర్చిదిద్దారు.


## బెంగళూరులో నీటి కటకట

### కార్లు కడగడంపై నిషేధం



**బెంగళూరు, ప్రభాతసూర్యుడు :** బెంగళూరులో నీటి సంక్షోభం రోజురోజుకు ముదురుతోంది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కార్లను కడగడం, గార్డెనింగ్ నిర్వహణతో సహా వివిధ అవసరాల కోసం తాగునీటి వాడకాన్ని నిషేధిస్తున్నట్టు ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. నిబంధనలను ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధించాలని కర్ణాటక వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (కేడబ్ల్యూఎస్ఎస్బీ) నిర్ణయించింది. వాటర్ ట్యాంకుల ధరలను ఫిక్స్ చేసిన ఒక్క రోజు వ్యవధిలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి.వేసవి కాలం ఇంకా ప్రారంభం దశలోనే ఉన్నప్పటికీ.. బెంగళూరు నగరం తీవ్రమైన నీటి కొరతతో సతమతవవుతోంది. ట్యాంకర్లతో కూడా పని జరగడం లేదు! ఫలితంగా నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. నగరంలో 3 వేలకు పైగా బోరుబావులు ఎండిపోయాయని, గత వర్షాకాలంలో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో భారీ లోటు ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.టెక్ హబ్లోని అపార్ట్మెంట్ కాంప్లెక్సు, గేటెడ్ కమ్యూనిటీలు కూడా నీటి వినియోగానికి ఆంక్షలు విధిస్తూ నిబంధనలు విధించడం ప్రారంభించాయి. నీళ్లు లేవని తమ సొసైటీలు నోటీసులు పంపుతున్నాయని కొందరు నివాసితులు సామాజిక మాధ్యమాల్లో చెబుతున్నారు.రాష్ట్రంలో సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వం గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని కరువు సహాయాన్ని కోరుతోంది. రాష్ట్రంలో కూడా ఎప్పటికప్పుడు కీలక సమావేశాలు నిర్వహిస్తోంది. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. నీటికి సంబంధించిన ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, నీటిపారుదలపై దృష్టి సారిస్తుందని చెప్పారు.మరోవైపు.. బెంగళూరులో నీటి సంక్షోభంపై రాజకీయ దూమారం చెలరేగింది. ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విపక్ష బీజేపీ మండిపడుతోంది. బెంగళూరులో తాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే విధానసౌధ ముందు ఆందోళనలు చేపడతామని బెంగళూరు దక్షిణ ఎంపీ తేజస్వి సూర్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే పనిలో పడ్డారు. : బెంగళూరులో నీటి కొరత ప్రభావం అనేక ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మాటిమాటికి నీటి సప్లై ఆగిపోతోందని తెలుస్తోంది. జనవరి రెండో వారం నుంచే పరిస్థితి బెంగళూరులో నీటి సంక్షోభం నెలకొంది. ఈ పరిణామాలతో ప్రజలు.. ప్రైవేట్ ట్యాంకర్లను మాట్లాడుకోవాల్సి వస్తోంది. ఇదే సరైన సమయం అని భావిస్తున్న ప్రైవేట్ ట్యాంకర్ సంస్థలు.. ధరలను అమాంతం పెంచేశాయి. తాజాగా.. ప్రభుత్వ ఆదేశాలతో రేట్లకు చెక్ పడింది.గతేడాది.. నగరంలో వర్షాలు సరిగ్గా పడలేదు. బోర్వెల్స్ ఎండిపోయాయి. గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోయాయి. మౌలికవసతులు సరిగ్గా లేవు. వీటికి తోడు నగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న మంచి నీటి ట్యాంకర్ మాఫియా కూడా ఇబ్బందికరంగా మారింది. ఇవన్నీ.. బెంగళూరులో మంచి నీటి సంక్షోభానికి పలు కారణాలు

## రోడ్డు ప్రమాదంలో బావాబామ్మరుదులు మృతి




**సంగారెడ్డి - ప్రభాతసూర్యుడు :** సంగారెడ్డి జిల్లా శివంపేట్ బీర్ ఫ్యాక్టరీ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు టేక్మాల్ మండలం మల్కాపూర్ గ్రామం లాకావత్ శ్రీను (32), అల్లాదుర్గం మండలం ముప్పారం తండాకు చెందిన నేనవత్ అశోక్ (28) గా గుర్తించారు. ఇద్దరు బావ బావమారుదులు సంగారెడ్డి లో అడ్డ లేబర్ పని కోసం వెళ్తుండగా ఘటన జరిగింది.



## మల్కాజ్‌గిరి నుంచి పోటీకి దూరం

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి తన కుమారుడు భద్రారెడ్డి పోటీ చేసే చాన్స్ లేదని .. టిక్కెట్ వేరే వాళ్లకు ఇవ్వాలని మేడ్చల్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి మల్లారెడ్డి .. భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ కు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకూ తన కుమారుడు భద్రారెడ్డికి ఎంపీ టిక్కెట్ కావాలని ఆయన డిమాండ్ చేస్తూ వస్తున్నారు. కేసీఆర్ కూడా భద్రారెడ్డికి టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో మల్లారెడ్డి తన కుమారుడి పోటీకి ఏర్పాట్లు చేసుకుంటూ వస్తున్నారు. అయితే హఠాత్తుగా తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. పోటీ చేయలేనని చేతులెత్తేశారు. మల్లారెడ్డి నిర్ణయానికి.. పలు కారణాలు ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లో గురువారం అక్రమ కట్టడాల కూల్చివేత చేపట్టారు. ఈ క్రమంలో మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటు మల్లారెడ్డి .. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు చర్చలు జరిపారు.ఆ తర్వాత కూడా కూల్చివేతలు సాగాయి. కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడంతో నిలిపివేశారు. వారు వేం నరేందర్ రెడ్డితో సమావేశమైన సమయంలో.. ఎమ్మెల్యేలు అయిన మామా అల్లుళ్లు ఇద్దరూ కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరిగింది. కానీ తాము బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రశ్నే లేదని.. కాంగ్రెస్ లో చేరడం లేదని ప్రకటించారు. అయితే పోటీ నుంచి విరమించుకోవాలని నిర్ణయించుకున్నారు. బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తే మరింతగా వేధింపులు పెరుగుతాయని మల్లారెడ్డి కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215